మంగళవారం, తెలంగాణ
# నినాదం
16 సెప్టెంబర్ 2025
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చాలి

### నల్గొండ రహదారిపై భూ నిర్వాసితులు రాస్తారోకో



**మునుగోడు సెప్టెంబర్ 15 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. నారాయణపురం మండలం రైతులు,ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని నల్గొండ రహదారిపై భూ నిర్వాసితులు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. దేవి రెడ్డి బంగ్లా, బుగ్గ గేటు వద్ద భూ నిర్వాసితులు, నల్గొండకు వెళ్లే దారిపై సోమవారం ఉదయం బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ, ట్రిబుల్ ఆర్ రాకతో, తమ భూములు కోల్పోతున్నామని ఆవేదం వ్యక్తం చేశారు. వ్యవసాయ మీద ఆధారపడి బ్రతికే మాకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంతో ఏమి చేయాలో అర్థం కావటం లేదని కన్నీరు మున్నేరుగా విలపించారు. బహిరంగ మార్కెట్లలో, భూముల విలువల కోట్లలో పలుకుతుంటే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంతో తాము భూమి ఎక్కడ కొనాలో తెలియడం లేదని అన్నారు. ట్రిబుల్ ఆర్ లేకున్నా మేము సంతోషంగా జీవించగలమని అన్నారు. లేదంటే అలైన్మెంట్ మార్చి మమ్ములను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మాకు రోడ్లు వద్దు మా భూములు మాకే కావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూ నిర్వాసితులు ధర్నా చేస్తున్న స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై జై జగన్ నేతృత్వంలోని పోలీసు బృందం అక్కడికి చేరుకొని వారిని పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## బదిలీపై వెళ్లిన టీజీబీ మేనేజర్‌పై కమిషన్‌కు ఫిర్యాదు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం తెలంగాణ బ్యాంక్ నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన మేనేజర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ కు గిరిజన మహిళ ఫిర్యాదు చేసింది. మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన కొప్పుల చంద్రక్క తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ తనకు క్రాఫ్ లోన్ విషయంలో మోసం చేశాడని అతనిపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతానికి చెందిన ఆదివాసి మహిళనైన తనను రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో తాను వ్యవసాయ రుణం కొరకు దరఖాస్తు చేసుకున్నానని టిడిపి. తనకు తెలియకుండా నా పేరు పై రుణం మంజూరు చేసి బ్యాంక్ మేనేజర్ సంతోష్ అతని అనుచరుడు ముక్కెర కేశవులు ఖాతాకు డబ్బులు జమ చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. తన పేరుపై మంజూరైన రుణం ఇవ్వాలని బ్యాంకు చుట్టూ ఐదు నెలలు తిరిగిన ఫలితం లేదని కమిషన్ వద్ద ఆవేదన వ్యక్తం చేసింది. తనకు మద్దతుగా ప్రజాసంఘాల నాయకులు శాంతి యుతంగా ధర్నా చేస్తే వారిపై కేసులు పెట్టించారని తెలిపింది. వారం రోజుల క్రితం మహాముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. వీరిపై సమగ్ర విచారణ జరిపి బ్యాంక్ మేనేజర్ సంతోష్ ముక్కెర కేశవులుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆమె పేర్కొంది. చంద్రక్క వెంట ప్రజా సంఘ నాయకులు అజ్మీర ఫుల్ సింగ్ నాయక్, పీక కిరణ్, రామగిరి రాజు, మందల రాజిరెడ్డి, బొంకురి మధు, మేడిపల్లి పాపయ్య లు ఉన్నారు.

## దొంగల ముఠా అరెస్ట్



**మహాముత్తారం సెప్టెంబర్ 15, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. కాటారం డిఎస్పి సూర్యనారాయణ తెలిపిన వివవరాలు ఇలా ఉన్నాయి. మహాముత్తారం మండలంలో వరుసగా చిన్న చిన్న దొంగతనాలు జరుగుతున్నాయని, ఎస్సై మహేందర్ కుమార్ సిబ్బందితో రాత్రిపూట గస్తీ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా యామన్ పల్లి వైన్ షాప్ దగ్గర సంచరిస్తున్న చిగురు సంతోష్, బుర్రకుంట ప్రకాష్, జైని రమేష్ అలియాస్ నరేష్, షేక్ కుదరత్ లను పట్టుకొని విచారించారు. మారుమూల గ్రామాలకు పగటిపూట ఆటోలో వెళ్లి రెక్కీ నిర్వహించి రాత్రిపూట దొంగతనాలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని వివరించారు. దొంగతనం చేసిన డబ్బుతో జల్సాలు చేయడం అలవాటు చేసుకున్నారు. కాటారం మండలంలో మూడు ట్రాన్స్ఫార్మర్లను, కొయ్యూరు మండలంలో రెండు ట్రాన్స్ఫార్మర్లను, పలిమెల మండలంలో ఒక ట్రాన్స్ఫార్మర్ మహాముత్తారంలో ఒక ట్రాన్స్ఫార్మర్ లు పగులగొట్టి కాపర్ వైర్ ను దొంగలించారు. మండలంలో యామన్ పల్లి రోడ్డుపై ఉన్న ఎడ్ల బండికి ఐరన్ చక్రాలు, ట్రాక్టర్ బ్యాటరీ, మంథని మండలంలోని ఒక పవర్ టిల్లర్ ను దొంగలించారని విచారణలో తేలిందని డిఎస్పి తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కొంత కాపర్ వైర్, పవర్ టిల్లర్, ట్రాక్టర్ బ్యాటరీ, ఎడ్ల బండికి చెందిన రెండు ఐరన్ చక్రాలను స్వాధీన పరచుకొని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ వివరించారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ముత్తారం ఎస్సై మహేందర్, సిబ్బందికి డిఎస్పి సూర్యనారాయణ అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో కాటారం సిఐ నాగార్జున రావు తో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



**వికారాబాద్, సెప్టెంబర్ 15(నినాదం):** ప్రభుత్వం ద్వారా పింఛన్లు పొందుతున్న దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు తదితరులు సోమవారం జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్ దారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అప్పటివరకు ప్రభుత్వం పై పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్ప రాణి మాదిగ, జిల్లా నాయకులు రావిమాదిగ, కృష్ణ మాదిగ, లాజారస్ మాదిగ, విహెచ్ పి ఎస్ నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పేరుతో దగా చేస్తున్న ప్రభుత్వం

**సిపిఎం రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్**

**ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ముందు ధర్నా**





**మేడ్చల్ మల్కాజిగిరి,సెప్టెంబర్15,(నినాదం):** అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని, దివ్యాంగుల పెన్షన్ 6000 రూపాయలు ఇతర పెన్షన్లు 4,000లకు పెంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సోమవారం మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కలెక్టరేట్ దగ్గర సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ హాజరయ్యారు. కలెక్టర్ ఆఫీస్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు పూర్తయినా ఇప్పటి వరకు తాను ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచడం లేదు. పేదలకు కొత్త ఆసరాపెన్షన్లు ఇప్పటి వరకు ఇవ్వలేదు. తాను పెంచుతామని వాగ్దానం ఇచ్చిన పెన్షన్లు ఇప్పటికీ పెంచలేదు. అందుకని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని, పెన్షన్లు మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని అమలు కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముందు ప్రజలందరికీ ఆరు గ్యారంటీలు ఇచ్చింది. ప్రజల ఆకాంక్షలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తానిచ్చిన 6వాగ్దానాల కోసం ప్రజా పాలన దరఖాస్తులను ఆహ్వానించింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక దరఖాస్తులు తీసుకున్నారని అన్నారు, ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని హెచ్చరించారు.. వాగ్దానాలు ఇవ్వడం తప్ప అవి నెరవేర్చడంలో ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం, పెన్షన్ల కోసం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డులు, గృహజ్యోతి, మహాలక్ష్మి, తదితర పథకాల కోసం 9.2 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు పూర్తయింది. ఇప్పటి వరకు ఇచ్చిన వాగ్దానాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు అమలు చేసింది. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ సంపూర్ణంగా అమలు జరగటం లేదు అని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆసరా పెన్షన్లకు కాంగ్రెస్ చేయూత ఎక్కడ.? రాష్ట్రంలోని ఆసరా పెన్షన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో తీవ్ర లోపం జరుగుతుందని అన్నారు. జిల్లా పారిశ్రామిక కార్మికులు, ప్రజలు నివసిస్తున్న అందరికీ ఆసరా పెన్షన్ల లు ఇవ్వాలని అన్నారు. వికలాంగులకు 3,016 రూపాయల ల నుండి 6,000 లకు కు, ఇతర పెన్షన్లు రూ.2,016 ల నుండి. 4,000 లకు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో పెంచుతామని కాంగ్రెస్ చేసిన వాగ్దానం ఇప్పటికీ అమలు చేయలేదు అని మండిపడ్డారు. పేదలను మోసగించిన ప్రభుత్వం ఏదీ మనుగడ సాగించలేదు. అందుకని కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి పేదలకు ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని, పెన్షన్లు మొత్తాన్ని పెంచాలని సిపిఎం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ జిల్లాలో 2025 ఏప్రిల్ 30 నాటికి వృద్ధాప్య పింఛన్లు 61,742, దివ్యాంగుల పెన్షన్లు 22,037, వితంతు పెన్షన్లు 58,915, ఒంటరి మహిళల పెన్షన్లు 5,876, చేనేత138, కల్లుగీత 435, బీడీ కార్మికులు 169, బోదకాలు పేషెంట్లు 170 మొత్తం కలిపి 1,49,482 మందికి పెన్షన్లు ఇస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 2023 నాటికి 44.5 లక్షలమందికి పెన్షన్లు ఇవ్వగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 44 లక్షలుమందికి ఇస్తుంది. కొత్తగా పెన్షన్లు ఇచ్చింది లేదు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది (25లక్షలు) దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.కొత్త పెన్షన్లు అందక, పెన్షన్లు మొత్తం పెరగక తీవ్ర ఇబ్బందుల్లో పేదలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఇతరులకు పెన్షన్లు కొత్తవి అందక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఆసరా లేక అవస్థలు పడుతున్నారు. ప్రజా పాలన దరఖాస్తులను పెట్టి ఒకటిన్నర సంవత్సరం పూర్తయినా ఇప్పటికీ అతీ గతీ లేదు. కొత్తవి ఇవ్వకపోగా ఉన్న పెన్షన్లు వివిధ కారణాలతో తగ్గిస్తున్నారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన వాగ్దానం మేరకు వెంటనే అర్హులైనవారికి కొత్త పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పెన్షన్లు పెంచుతామని గ్యారెంటీ ఇచ్చింది. ఇప్పటివరకు దాని ఊసే లేదు. పెరుగుతున్న ధరలు, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ మొత్తాన్ని పెంచకపోవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. మన పక్కనే ఉన్న మనకంటే ఆర్థికంగా బలహీనమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో దివ్యాంగుల పెన్షన్ రూ.6000 లకు ఇతర పెన్షన్లను రూ.4000 లకు పెంచారు. మరి మన ధనిక తెలంగాణ పాలకులకు ఏమైంది? కాంగ్రెస్ పాలకుల మాటలు కోటలు దాటుతున్నా ఆచరణ గడప దాటడం లేదు. వాగ్దానాలు ఇచ్చేటప్పుడు ఆర్భాటంగా ఇచ్చారు. అందలం ఎక్కాక వాటిని అటకెక్కించారు. పేదలను మోసగించిన ప్రభుత్వం ఏదీ మనుగడ సాగించలేదు. అందుకని కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి పేదలకు ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని, పెన్షన్లు మొత్తాన్ని పెంచాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఆసరా పెన్షన్ల సాధన కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలు అందరికీ పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఇప్పటికే పెన్షన్లు పొందుతున్న వారు తమ పెన్షన్లు మొత్తాన్ని పెంచాలనే డిమాండ్ సాధించుకునేందుకు అధిక సంఖ్యలో ప్రజలు లబ్ధిదారులు సిపిఎం విజ్ఞప్తి తో వందలాదిమంది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి తరలివచ్చారు.. అర్హులైన వారందరికీ పన్షన్లు వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు కంటే అమలు చేయాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున రాష్ట్ర సెక్రటేరియట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో NPRD రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్,సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, కోమటి రవి, ఏ.అశోక్, ఏం. వినోద, మీసాల శ్రీనివాస్, ఐ,రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు ఎన్.శ్రీనివాస్, రాథోడ్ సంతోష్, లింగస్వామి, నరేష్, లక్ష్మణ్, సబిత, ఎం.శంకర్ సిపిఎం నాయకులు గణేష్,మంగ, స్వామి, రమేష్ సిపిఎం నాయకులు ప్రజలు తదిరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీ టీచర్లపై జగద్గిరిగుట్ట పోలీసుల అత్యుత్సాహం

- అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
- సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం):** సెప్టెంబర్ 15 నుండి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగింది. ఆందోళన పిలుపులో పిలుపులో భాగంగా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక అంగన్వాడీ టీచర్ ను ఉదయం ఏడు గంటలకు జగద్గిరిగుట్ట పోలీసులు వచ్చి అక్రమంగా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఆ టీచర్ తో నేను ఎక్కడికి వెళ్ళనుఏ ఆందోళనలో పాల్గొన నని హామీ పత్రం రాయించుకొని వదిలివేశారు. ప్రజాస్వామ్యం లో తమ సమస్యలను చెప్పే అవకాశాన్ని కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు. జగద్గిరిగుట్ట పోలీసులు తీసుకెళ్లిన టీచర్ ఇంటికి పోలీసు వ్యాను రాగానే భయభ్రాంతులకు గురై తనను ఎందుకు పోలీస్ స్టేషన్ కు రమ్మంటున్నారు, మాకు ఈరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఉంది, తొందరగా వెళ్ళాలి అని చెప్పినా వినకుండా బలవంతంగా ఎందుకు తీసుకెళ్తున్నారో తెలియక మానసిక వేదనకు గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం పోలీసులు స్టేషన్ కు తీసుకెళ్లే ముందు ఆ టీచర్ ని ఎందుకు తీసుకెళ్తున్నారు, ఆమె ఆందోళనలో పాల్గొంటుందా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకోకుండా ఎస్సై స్టేషన్కు తీసుకురమ్మన్నారని బలవంతంగా తీసుకెళ్లటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. జగద్గిరి టౌన్ పోలీసులు అనుసరించిన తీరు అంగన్వాడీ టీచర్ మనోవేదనతో ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలని పోలీసుల బాధ్యత రాహిత్యాన్ని తప్పుపట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వము పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని, కార్మికులు, రైతులు, మహిళలు తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తే ప్రభుత్వాలు మాత్రం సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ అరెస్టులతో భయంభ్రాంతులకు గురిచేసి ఉద్యమాలను ఆపాలని చూస్తుందని ఎద్దేవా చేశారు . అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఇలా చేసిన ఏ ప్రభుత్వం ఇప్పటిదాకా మనుగడ సాగించలేదని కీలు కాని లక్ష్మణ్ హితవు పలికారు.

### పోలీసులు కర్కోటకులు కాదు

## కరుణామయులు



**వికారాబాద్, సెప్టెంబర్ 15(నినాదం):** మానవత్వం ఉట్టిపడే అరుదైన సంఘటనలు అరుదుగానే జరుగుతాయి. వాటిని విని చూసి మురిపిపోతుంటాం మనసులోనే కృతజ్ఞతలు చెబుతాం. సరిగ్గా ఎస్ఐ సంతోష్ విషయంలో కూడా అదే జరిగింది. వికారాబాద్ కు చెందిన ఒక పేషెంట్ అత్యవసర చికిత్స కోసం రక్తం అవసరం ఉంది అని తెలుసుకొని రాత్రంతా నిద్ర లేకుండా బందోబస్త్ విధులు నిర్వహించి కూడా, విశ్రాంతి తీసుకోకుండా రక్తం అవసరం అని తెలిసిన వెంటనే ఎస్ ఐ సంతోష్ సోమవారం సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ కీ వెళ్లి రక్తదానం చేశారు. ఆయన ఉదరా స్వభావం ఆదర్శంగా నిలిచిందని జిల్లా లో చర్చనీయాంశమైంది. పోలీసులు అంటే కర్కోటకులు కాదు కరుణామయులు కూడా ఉంటారని నిరూపించిన పోలీసు అధికారి పోలీసు శాఖకున్న మచ్చను తన రక్తంతో కడిగేశారని పరిశీలకులు కితాబు నిచ్చారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయండి లేదా దిగిపొండి

- వికలాంగుల హక్కుల పోరాట సమితి (ఎంఆర్పిఎస్ ) నాయకుల డిమాండ్
- పెన్షన్ల కోసం ఎంఆర్ఓ కార్యాలయం ముట్టడి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్15,(నినాదం):** మల్కాజిగిరి వికలాంగులకు, పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని లేదా పదవుల నుంచి దిగిపోవాలని వీహెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి జాతీయ నాయకులు జిల్లా ఇన్చార్జ్ లక్ష్మణ్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ మాదిగ,ఎం ఆ ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన సంఘ నాయకులు, పెన్షన్ దారులు మహిళతో కలిసి పెన్షన్ పెంచి అందించాలని నినాదాలు చేశారు.తర్వాత తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్ దారులకు 2వేల నుండి 4వేలు పెన్షన్ను అందిస్తామని, వికలాంగులకు 4 వేలనుండి 6వేల రూపాయల పెన్షన్ అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోతున్నా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి దారుణమని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటంతో గతంలో ఇంత పెన్షన్ సాధించుకున్నామని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన నాయకుడు మందకృష్ణ మాదిగని వారి పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని అన్నారు.పెన్షన్ దారులు, నూతనంగా పెన్షన్ అప్లై చేసుకున్న వారు రాష్ట్రంలో దాదాపు కోటి మంది ఉంటారని వారి కుటుంబ సభ్యులతో కలుపుకుంటే 2 కోట్ల మంది వరకు రాష్ట్రంలో ఓటర్లుగా ఉన్నారని రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ ను అందించకుంటే, వికలాంగుల,పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించకుంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని రానున్న దసరా పండుగ కు ప్రభుత్వం వీరికి శుభవార్తగా పెన్షన్ పెంచి అందిస్తుందని కోరుకుంటున్నామన్నారు. లేనిపక్షంలో రానున్న రోజులలో ఉద్యమాన్నితీవ్రతరం చేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమ మార్గంలో ప్రభుత్వాన్ని కూల్చడానికి కూడా వెనకాడ మని అది ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూర సురేష్,కలుమూరి వెంకటేష్, గజ్జెల్లి రామచందర్, విహెచ్ పి ఎస్ నాయకులు బి.రజిత ,ఎం. వెంకటేష్, రాముకు యాదవ్, ఎస్.గణేష్,ఆర్.మల్లేష్,కె బి. జయహరి,కౌసర్ బేగం, షహీన్,హరిత,ఈశ్వర్ గౌడ్, మున్ని తదితరులు పాల్గొన్నారు.

### కొలను హనుమంత రెడ్డి సమక్షంలో

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గాజుల రామారం 125 డివిజన్ దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ లకు చెందిన బిఆర్ఎస్ పార్టీ జగన్ నాథ్, పి శ్రీనివాస్, ఏ . సత్యనారాయణ , ఎస్ ప్రసాద్, నాగరాజు, విజయ్. జి , డి. ఆనంద్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందని వివరించారు.

## గురుకుల పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది

- సిద్దిపేట జిల్లా ఏబీవీపీ కన్వీనర్ ఆదిత్య





**సిద్ధిపేట ప్రతినిధి (నినాదం):** గురుకుల పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని సిద్దిపేట జిల్లా ఏబీవీపీ కన్వీనర్ ఆదిత్య అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. 21 నెలల కాంగ్రెస్ పాలన లో కళాశాలలను స్వయంగా యాజమాన్యాలే బంద్ చేయడం ఇది రెండోసారి అని, ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. విద్యార్థులకు ఫీజు చెల్లించాలని అడిగితే ఖజానా ఖాళీగా ఉందని చెప్పడం భాధాకరమన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని విద్యార్థులు ఎన్ని నిరసన కార్యక్రమాలు చేసినా దున్నపోతు మీద వాన పడ్డట్టు ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ 21 నెలల కాలంలో 75 మంది విద్యార్థులు చనిపోయారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 8,500 కోట్ల కు పైగా ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని, కళాశాలలు బంద్ చేయడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా.. ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకుని, ఫీజు రియింబర్స్ మెంట్ తో పాటు పెండింగ్ లో బిల్లులు చెల్లించాలని లేకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమానికి రూపకల్పన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ భాను ప్రసాద్, జోనల్ ఇంచార్జ్ అనీష్, నగర ఉపాధ్యక్షులు లోకేష్, కార్యవర్గ సభ్యులు సాయి పాల్గొన్నారు.

## పింఛన్ పెంచే వరకు ఉద్యమం ఆగదు

### ప్రభుత్వానికి వికలాంగుల హెచ్చరిక



**అల్వాల్, సెప్టెంబర్ 15 (నినాదం):** వికలాంగులకు, పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని వీహెచ్పి ఎస్,ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, విహెచ్ పి ఎస్ అధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు లక్ష్మణ్ మాదిగ,రామచందర్ మాదిగ, మనోహర్,వినయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అందులో భాగంగా మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన సంఘ నాయకులు పెన్షన్ పెంచి అందించాలని నినాదాలు చేశారు.తర్వాత తహసిల్దార్కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్ దారులకు 2వేల నుండి 4వేలు పెన్షన్ను అందిస్తామని వికలాంగులకు 4 వేలనుండి 6వేల రూపాయల పెన్షన్ అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోతున్నా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి దారుణమని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటంతో గతంలో ఇంత పెన్షన్ సాధించుకున్నామని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన నాయకుడు మందకృష్ణ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 16 సెప్టెంబర్ 2025

ఆవోపా ఆధ్వర్యంలో

# ఇంజనీర్స్ డే వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం) :** జమ్మికుంట అవోపా ఆధ్వర్యంలో ఇంజనీర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజనీరింగ్ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆవోప అధ్యక్షుడు కే.ఆర్.వి నరసయ్య మాట్లాడుతూ, నిర్మాణరంగంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అలాంటి ఇంజనీర్లను మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇంజనీరింగ్ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న చందా సాయి చిదురాల నిశాంత్ బాదం సురేష్ ఆవోపా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్ల నాగేష్ బాదం సురేష్ మాడూరి జగదీశ్వర్ నూక సురేష్ గందే ప్రవీణ్ అయిత సుధాకర్ రావికంటి సురేందర్ చందా శివకుమార్ ఆకినపల్లి శ్రీనివాస్ చిదురాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆప్తమాలజీలో వెంకట సాయి నేత్రకు పట్టా ప్రదానం

**-ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తా..**

**-వేద ఐ ఆస్పత్రి డాక్టర్ సాయి నేత్ర**



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో గల 'వేద' ఐ, ఈఎన్‌టీ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ తిరునహరి వెంకట సాయి నేత్ర ఎంఎస్ ఆప్తమాలజీలో బెంగళూరు రాజరాజేశ్వరి మెడికల్ కాలేజీ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. కాలేజీ వారు పట్టాను వెంకటసాయి నేత్రకు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యుడు వెంకట సాయి నేత్రకు పట్టణవాసులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. 'వేద' ఆస్పత్రిలోనే వెంకట సాయి నేత్ర భార్య ఎంబీబీఎస్ ఎంఎస్(ఈఎన్‌టీ) వైద్యురాలిగా సేవలు అందిస్తున్నారు.


## ఏబీ వీపీ నూతన కార్యవర్గం ఎన్నిక



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15 (నినాదం):**
సుల్తానాబాద్ ఏబీవీపీ నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోఏబీవీపీ ముఖ్య కార్యకర్తల స మావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా స్టేట్ కో కన్వీనర్ మారం సందీప్ పా ల్గొని,ఏబీవీపీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ గా రాసురి ప్రవీణ్, సుల్తా నాబాద్ నూతన నగర కార్యదర్శిగా సంతోష్ న గర ఉపాధ్యక్షులు గా అజయ్,కార్తీక్, శ్రీ హరి, రా మ్ చరణ్,నగర సంయుక్త కార్యదర్శిలు గా రవి, వి ష్ణు, హరీష్, చరణ్ నగర హాస్టల్స్ ఇంచార్జ్ గా విగే ష,సోషల్ మీడియా ఇంచార్జ్ గా అజయ్ నగర కా ర్యవర్గ సభ్యులు గా వినయ్, అన్వేష్, నవదీప్, వి నయ్,కన్వీనర్ రాములను నియమించామని అ న్నారు.నూతన కార్యవర్గాన్ని ప్రత్యేక అభినంద నలు తెలియజేశారు.

## సంచార చేపల విక్రయ వాహనంతో మంచి ఉపాధి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15(నినాదం):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చనకి ఇందిరా మహిళా శక్తి పథ కంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వా రా రూ.10 లక్షల రూపాయలతో 60 శాతం సబ్సి డీతో మంజూరైన చాపల విక్రయ సంచార వాహ నాన్ని సోమవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండ లం శివపల్లిగ్రామంలోని తన నివాసం వద్ద ఆయ న రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు.అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ,చేపల సంచా ర వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవ కాశం అని దాని ద్వారా సరఫరా సులభతరం అ వుతుందని దీని ద్వారా చాపలు ఎక్కడ ఆర్డర్ పెట్టిన అక్కడికి తీసుకువెళ్ళి ఇచ్చే ప్రక్రియ ఈ వాహనం ద్వారా కొనసాగుతుందని ఈ తరుణం లో మంచి నాణ్యమైన చాపలు లబ్ధి దారులకు చేరుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం మత్స్య రంగానికి ముదిరాజ్ కులస్తులకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. డిఆర్డిఏ ద్వారా అనేక వ్యా పారాలు చేసుకునేందుకు అవకాశం ఉందని దాన్ని ప్రతిఒక్కరువినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకా ర సంఘం డైరెక్టర్ శ్రీనివాస్, డి ఆర్ డి అధికారి రవి, మత్స్య శాఖ అధికారి నరేష్ తో పాటు, మా జీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య నేర్పే గురువులకు సమాజంలో అరుదైన గౌరవం

**-మండల విద్యాధికారి రమేష్**

**-ఓదెల మండలం ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15(నినాదం):**
విద్య నేర్పే గురువులకు సమాజంలో అరుదైన గౌ రవం దక్కుతుందని ఓదెలమండల విద్యాధికారి రమేష్ స్పష్టం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సోమవారం పెద్దపల్లి జి ల్లా ఓదెల మండలం విద్యావనరుల కేంద్రంలో ఉ త్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా ఓదెల తాహసిల్దార్ ధీరజ్, ఎంపీడీవో తిరుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,ప్రపంచానికి దీక్సూచి గురువులే అని, సమా జంలో ప్రతి గురువులకు అరుదైన గౌరవం దక్కిం దని అన్నారు.ఓదెల మండలంలో పనిచేస్తున్న ప్ర తి ఉపాధ్యాయుడు ఉత్తములేఅని వారివారి పా ఠశాల పరిధిలో ఉత్తమ సేవలు అందించి ఓదెల మండల విద్యార్థి లోకాన్ని ఉన్నత విలువలు గల పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. మండలంలో మొత్తం 29 మంది ఉత్తమ సేవలు అందించిన ఉ పాధ్యాయులకు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, శాలువాలు, మోమెంటోలతో సత్కా రం చేశారు. ఓదెల మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రజాక మియా నిశాలువాతో సత్కరించారు.మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం గత 10 ఏళ్లలో ఇదే మొదటి సారి అని ఇలాంటి కార్యక్ర మాల ద్వారా ఉపాధ్యాయుల్లో కూడా శ్రమ కు తగ్గ గౌరవం అందడం సంతోషించదగ్గ విషయం అని పోత్కపల్లి హెచ్ఎం సాంబయ్య ఆనందం వ్య క్తం చేశారు.ఓదెల తాసిల్దార్ ధీరజ్, ఎంపీడీవో తిరుపతి తోపాటు కస్తూర్బా జ్యోతి ,ఓదెల కాంప్లెక్స్ హెచ్ఎం పద్మ , పో త్కపల్లి హెచ్ఎం సాంబయ్య ,కొలనూర్ పాఠశాల హెచ్ఎం ఏసుదాసు,గుంపుల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం)**
ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ పోటీలలో గ్లోబల్ శో టో కా న్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... కరాటే పోటీలలో అండర్ 12 లో ఎస్కే షాదుల్ల బాబా సిల్వర్ మెడల్, అండర్ 13 లో సిహెచ్ సాయి చరణ్ గోల్డ్ మెడల్, అండర్ 9లో ఎండి.అబ్దుల్ అమాన్ సిల్వర్ మెడల్, అండర్ 9 అమ్మాయిల విభాగంలో ఎండి తస్లీమ్ సిల్వర్ మెడల్, అండర్ 14 లో జున్ను కావ్య ,ఓ సన్నిహిత లు బ్రాంచ్ మెడల్స్ . అండర్ 14 లో గౌసియా ఫాతిమా. గోల్డ్ మెడల్ , అండర్ 7లో పి. వేదాంశీ గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు.కాగా బహుమతులు సాధించిన విద్యార్థులను టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు



ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు.. ఖలీద్ హుస్సేన్ లు అభినందించారు.

## జాతీయ స్థాయి ఎన్ సి సి శిక్షణ శిబిరంలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం):**
సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 13 వరకు వరంగల్ పట్టణంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్, ఎన్ సి సి ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ క్యాంపులో స్థానిక మంకమ్మ తోటలోని పారమిత పాఠశాల ఎన్ సి సి క్యాడెట్లు పాల్గొన్నట్లు, పారమిత పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాలాజీ తెలిపారు. యువత లో జాతి సమైక్యతను, దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో భీహార్ , జార?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎన్ సి సి క్యాడెట్ల మధ్య వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ ఎన్ సి సి గ్రూప్ హెడ్ క్వార్టర్ విభాగం నుండి పారమిత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న పారమిత ఎన్ సి సి క్యాడెట్లు గజ్జల శ్రీ రాం తేజ్ డ్రాయింగ్ , ఉయ్యాల నందీశ్వర్ వాయి ద్యం సర్జన వర్షిత్ క్రీడలు ఖో ఖో పాల్గొని అత్యద్భుత ప్రధర్శన కనబరిచారు. పారమిత పాఠశాల ఎన్ సి సి క్యాడెట్లను 9 తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎకె.జయంత అభినందించారు. ఇట్టి పోటీలలో నిజామాబాద్ ఎన్.సి సి గ్రూప్ నుండి 31 మంది ఎన్.సి సి కాడెట్లు పాల్గొనగా పారమిత పాఠశాల నుండి ముగ్గురు ఎన్. సి సి క్యాడెట్లు ప్రశంసా పత్రాలు పొందడం గమనార్హం.



ఇట్టి క్యాంపులో పాల్గొన్న పారమిత ఎన్సిసి క్యాడెట్ల ను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హను మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, సమన్వయ కర్త శ్రీనాథ్ , ఎన్సిసి ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం

**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం):**సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణిలో అన్నారు. హుజరాబాద్ పట్టణంలో సోమవారం ప్రజాపిత బ్రహ్మకుమారీ స్ సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇంజనీర్లను పట్టణంలోని సంస్థ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో సెప్టెంబర్ 15న ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారని తెలిపారు. దేశ అభివృద్ధికి ఇంజనీర్లు చేసిన కృషిని, వారు చేసిన సేవలను గుర్తించడమే ఈరోజు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, సంస్థ సభ్యులు రాజయ్య, ఈశ్వరయ్య, కొమురవెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.




# బీఎంస్ పోరాటం ఫలించింది

**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం)**
భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు ఈ సమావేశానికి బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ తూనిక ఆకుపై జిఎస్టిని 18 నుంచి ఐదు శాతానికి కుదించడం హర్షణీయమని ఎట్టకేలకు బిఎంఎస్ పోరాటం ఫలించిందని అన్నారు కరీంనగర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతు బీడీ పరిశ్రమపై రాష్ట్రంలో 10 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో చేతివృత్తుల పరిశ్రమగా పరిగణించాలంటూ బిఎంఎస్ తరపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని సుదీర్ఘంగా ఉద్యమించమన్నారు రానున్న రోజుల్లో బీడీ ఉత్పత్తులపై కూడా జీఎస్టీని కుదించాలని డిమాండ్ చేశారు ప్రత్యామ్నాయంగా కార్మికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా




కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, మొగిలిపాలెం తిరుపతి, నక్క అరుణ్,ఆకుల తిరుపతి, దేవరనేని మహేందర్ రావు, నాగుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు కొనసాగాలి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం)** వనపర్తి పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో శ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తున్నట్లు వనపర్తి పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు గన్నోజు మోహనచారి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం అంగరంగ వైభవంగా బ్రహ్మంగారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరుగుతుందని చెప్పారు. ఉదయం 10 గంటలకు విశ్వకర్మ అభిషేకం, 11 గంటలకు పూజలు, హెూమం, పూర్ణాహుతి, మధ్యాహ్నం తీర్థ ప్రసాద, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 4.30 కు శ్రీ వీరాట్ విశ్వకర్మ భగవాను ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని భక్తులందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు

## సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి




**మునుగోడు సెప్టెంబర్ 15 (నినాదం)**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను ఈనెల 17న నల్లగొండలో గడియారం సెంటర్లో నిర్వహించే సభకు సిపిఎం మాజీ పొలిటి బ్యూరో సభ్యులు బృంద కారత్ హాజరవుతున్నందున వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో, ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ రైతంగ పోరాటంలో ఎంతోమంది సాయుధ పోరాట యోధులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే విధంగా బిజెపి ప్రభుత్వం ముస్లింలకు, హిందువులకు జరిగిన పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుచేటని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దేశంలో కులం పేరుతో మతం పేరుతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని మండిపడ్డారు. కార్మికులు కొట్లాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా 4 కొత్త లేబర్ చట్టాలను తీసుకురావడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించాలని సూచించారు. అధికార పార్టీ నాయకుల కనుస్థానాలలో సంక్షేమ పథకాలు అందిస్తే అధికార పార్టీకి చెందుతాయి తప్ప అర్హులైన లబ్ధిదారులకు అందవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ ,యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , వడ్లమూడి హనుమయ్య, కట్ట లింగస్వామి, కొంక రాజయ్య, బొడ్డుపల్లి నరేష్, యాస రాణి వంశీ ,యాట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో యూరియా

**పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి**

మహాదేవపూర్ సెప్టెంబర్ 15, (నినాదం): రైతులు వ్యయ ప్రయాసలకు లోను కాకుండా ప్రజలకు అందుబాటుగా యూరియా అందిస్తున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సూరారం, కాలేశ్వరం, పలిమెల మండల కేంద్రాలలో పిఎసిఎస్ ద్వారా ఆయా గ్రామాలలో పంపిణీ చేస్తున్న యూరియాను వ్యవసాయ శాఖ సుప్రజ్యోతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మండల కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో ఆయా గ్రామాలలో రైతులకు అందుబాటులో యూరియాను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం)**
సూర్యాపేట మండలం కాసరబాద గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరైన ఇంటి నిర్మాణ పనుల కు సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డితో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు శిధిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇంటిని పూర్తిచేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సాయం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, చింత మల్ల రమేష్ , నాయకులు రావుల రాంబాబు, పందిరి మల్లేష్, శరభ చారి, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ
16 సెప్టెంబర్ 2025


### పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న
## కొణిజర్ల పోలీసులపై చర్యలేవి...?
### రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసనలు ఉధృతం చేస్తాం...
### ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కె దస్తగీర్



దమ్మపేట, సెప్టెంబర్ 15(నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అనుబంధం టియుడబ్ల్యుజే (హెచ్ -143) రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సోమవారం ఎస్పీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రజా ప్రెస్ క్లబ్ కార్యవర్గం సమావేశమై పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న పోలీస్ చర్యలను తీవ్రంగా ఖండించింది. ఈ సమావేశంలో ప్రజాప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కె దస్తగీర్ మాట్లాడుతూ ఇటీవల వార్త కవరేజ్ కోసం కొణిజర్ల గ్రామానికి వెళ్లిన టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో వెన్న సాంబశివరావు పై నిరంకుశంగా పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ప్రవర్తించి తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయడానికి వెనకాడబోమని హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్ణయం మేరకు త్వరలో మా కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రెస్ క్లబ్ వైస్ చైర్మన్ మేకల ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి బజ్జూరు శ్రీనివాసరావు, కోశాధికారి బొబ్బిలి రాకేష్, ప్రచార కార్యదర్శి ఎం.డి. సాలార్, క్లబ్ ప్రధాన సభ్యులు ఎస్కె కాసిం, గోళ్ళ వెంకటేశ్వర్లు, పండూరి కిరణ్, ముక్తేశ్వరరావు, నడ్డి సాయి, అన్నవరపు నాగేంద్ర, మెడికల్ శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### ఎట్టకేలకు అక్రమ బంకు నిర్మాణాన్ని
# నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు

**ఫలించిన హైకోర్టు యువ అడ్వకెట్ గోళ్ళ భవానీ కృష్ణ కృషి**

**తన వాదనలతో హైకోర్టులో విజయం**

**సంబధించిన ఆధారాలు చూపాలని బంకు యాజమాన్యానికి కోర్టు ఆదేశం**

**అడ్వకేట్ భవాని కృష్ణను అభినందిస్తున్న మండల ప్రజలు**



**దమ్మపేట, సెప్టెంబర్ 15(నినాదం):** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రజా అభిప్రాయాలు మరియు గ్రామసభ నిర్వహించకుండా ఒంటెద్దుపోకడతో ప్రభుత్వం చేపట్టిన బంకు నిర్మాణాన్ని ఆపేందుకు స్థానికులు, పెద్దలు ధర్నాలు తోపాటు మండలంలో సంపూర్ణ బంద్ నిర్వహించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా బంకు నిర్మాణం కొనసాగుతుండటంతో కోట్లాది రూపాయల విలువచేసే ప్రజాధనం కబ్జాకు గురవుతుందనే ఆందోళనతో మండల కేంద్రానికి చెందిన హైకోర్టు యువ న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ ప్రజా సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని అక్రమంగా నిర్మిస్తున్న బంకు నిర్మాణాన్ని నిలిపివేయాలని హైకోర్టులో పిటిషన్ వేసిన తెలిసిందే...గత నెల రోజుల నుంచి న్యాయస్థానంలో ప్రజల పక్షాన పోరాడి అనేక వాదనలు వినిపించి చివరకు విజయం సాధించారు. అసలు విషయానికి వస్తే...మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ ఆవరణలో పెట్రోల్ బంక్ నిర్మాణం జరుగుతుందని తెలియడంతో గ్రామస్తులు, రాజకీయ నాయకులు అడ్డుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. కానీ ప్రజల మోరను పెడచెవిన పెట్టిన సంబంధిత అధికారులు, బంకు యాజమాన్యం కొందరు స్థానిక మండల నాయకుల అండదండలతో బంకు నిర్మాణ కార్యక్రమం అట్టహాసంగా మొదలుపెట్టారు. ఈ నిర్మాణాన్ని ఆపడం కోసం గతంలో కొందరు యువకులు ధర్నా నిర్వహించినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోవడం గమనార్హం. అతి పురాతన బస్టాండ్ ను పునర్నిర్మించకుండా అదే ప్రదేశంలో బంకు నిర్మాణం చేపట్టడం పట్ల ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఏర్పడతాయని, బంకు యాజమాన్యానికి, మండల నాయకులకు ప్రజల ఇబ్బందుల గురించి అనేకసార్లు మొరపెట్టుకున్న బంకు నిర్మాణం ఆపేదే లేదని, నిర్మాణం పూర్తిస్థాయిలో జరుగుతుందని సాక్షాత్తు అశ్వారావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ ప్రజా సమక్షంలోనే తెలియజేయడంతో స్థానికులకు అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బస్టాండ్ ఆవరణ కూడా కబ్జాకు గురి అవుతుందనే ఆందోళనతో స్థానిక ప్రజలు పక్షాన నిలబడిన యువ న్యాయవాది భవాని కృష్ణ తన సహచర న్యాయవాది శిరీష తో కలిసి కోర్టులో స్టే వేయడంతో దాదాపుగా నెల రోజులు పాటు వాదనలు వినిపించారు. వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి బంకు నిర్మాణం పట్ల పూర్తి సమాచారం అందించే వరకు బంకు నిర్మాణాన్ని నిలిపివేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక ప్రజలు బస్టాండ్ ఉంటుందని బస్టాండ్ కు బస్సులు వస్తాయని ఆనందం వ్యక్తం చేశారు. బస్టాండ్ ప్రదేశంలో అక్రమంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ పై లాయర్ భవాని కృష్ణ కు కొందరు స్థానిక పత్రిక విలేకరులు అండగా నిలబడి అనేక విషయాలలో ఆయనకు సలహాలు సూచనలు అందించారు. దింతో ఇంతటి విజయం సాధించిన అడ్వకేట్ భవాని కృష్ణను మరియు సహ న్యాయవాది శిరీష లను మండల ప్రజలు అభినందనల వర్షం కురుపించారు. ఇలాగే యువ న్యాయవాది ప్రజా పక్షాన నిలబడి తన వద్దకు న్యాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరి తరపున పోరాడి న్యాయం చేకూర్చాలని స్థానికులు మండల ప్రజలు కోరుకుంటున్నారు..

**అడ్వకేట్ భవాని కృష్ణను అభినందించిన ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు**





బంకు నిర్మాణం నిలిపివేయడంలో మహా మహాను భావులే చేతులెత్తేసిన తరుణంలో ప్రజా సౌకర్యార్థం స్థానిక మరియు మండల ప్రజల ప్రయాణాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంతటి విజయాన్ని సాధించిన స్థానిక హైకోర్టు యువ న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణను ఆయనకు సహకరించిన న్యాయవాది శిరీషను దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందించారు. భవిష్యత్తులో తాను చేసే న్యాయ పోరాటానికి ప్రజా ప్రెస్ క్లబ్ తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని క్లబ్ చైర్మన్ ఎస్కె దస్తగీర్ తెలియజేశారు. ఈ సందర్భంగా దమ్మపేట క్లబ్ కార్యదర్శి బజ్జూరి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మేకల ఉపేంద్ర, ఎండి సాలార్, బొబ్బిలి రాకేష్, ఆనంద్, అన్నవరం నాగేంద్ర, షేక్ కాసిం, శ్రీను, ముక్తేశ్వరరావు, తదితరులు అభినందించారు.

### సాయుధ పోరాట చరిత్రను
## వక్రీకరిస్తున్న బీజేపీ
### సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు



**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 (నినాదం) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి, ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొడుదామని సీపీఐ కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పులిజాల పరశురాములు అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలకు ముఖ్య అతిథిగా సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పులిజాల పరశురాములు హాజరై వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో వెట్టిచాకిరీ, భావ వ్యక్తీకరణపై అంక్షలు, తెలుగు భాషపై అణచివేత, నిరంకుశ ధోరణులు కొనసాగాయని తెలిపారు. తెలుగు భాషా సంస్కృతులను రక్షించేందుకు ఏర్పాటైన ఆంధ్ర మహాసభ నిజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిందన్నారు. 1946 నుంచి 1951 వరకు రైతులు, ప్రజలు నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమి ప్రజలకు పంచినట్టు తెలిపారు. మూడు వేల గ్రామాలు విముక్తి అయ్యాయని, నాలుగు వేల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏనాడు పాల్గొనని బీజేపీ సాయుధ రైతంగా పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. నిజాం, భూస్వాములు, జాగీర్దార్లు, జమీందార్లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం ప్రజలు వీరోచితంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలపై నిర్బంధాలను ప్రయోగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మార్చేందుకు బీజేపి కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్టబెట్టాలనే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి దార దాసు, సిపిఐ మండల నాయకులు నేరటి రాజు, బాలయ్య, శ్రీరాములు, అంకూరి పరశురాములు, శివ, రామస్వామి. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ తండా వాసుల సమస్యలు పరిష్కరించండి
### మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ను కోరిన ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు ఉస్సేన్ నాయక్
### తండాలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ మను చౌదరి సౌకర్యాలు కల్పిస్తానని భరోసా





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్15, ( నినాదం):** ఉన్నతమైన పదవులలోనికి ఎంతో మంది అధికారులు వస్తారు వెళతారు కాని పేద ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న అధికారులు వస్తేనే నిరుపేదలకు మంచి జరుగుతుందని అలాంటి వారే మన జిల్లా కలెక్టర్ మను చౌదరి అని ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం శామీర్ పేట్ మండలంలోని దేవరయంజాల్ లోని సేవాలాల్ తండా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపేందుకు జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ అధికారులు ఎందరో వస్తారు వెళతారు పేద ప్రజలకు మంచి చేసే అధికారులు చాలా కొంత మంది ఉంటారని అందులో ఒకరు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. ప్రజలకు చేయగలిగినంత సేవ చేసినప్పుడే వారు అధికారులను చిరకాలం గుర్తు చేసుకుంటారన్నారు. దేవాదాయ భూములలో ఎన్నో ఎళ్లుగా గుడిసెలు వేసుకొని ఎన్నో సమస్యలను ఎదుర్కొంటు ఇక్కడే ఉంటున్న నిరుపేదలకు పట్టా భూములను అందించేందుకు అవసరమైన చర్యలతో పాటు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టరును కోరారు. ఎన్నో ఏళ్లు సేవాలాల్ తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. వారికి ప్రధానమైన సమస్యలైన కరెంట్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలను తండాలో తిరిగి తెలుసుకున్నారు. ఒకే మీటరు పై దాదాపు తండా కుటుంబాలు కరెంట్ వాడుకోవడం ద్వారా నెలకు దాదాపు 3.5 లక్షల కరెంట్ బిల్లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంతేకాకుండా త్రాగునీరు, రోడ్లు, స్మశానవాటిక, అంగన్ వాడీ స్కూల్, కమ్యూనిటి హాల్ వంటి మౌళిక వసతులు కల్పించాలని కమీషన్ సభ్యులు కలెక్టరును కోరారు. వీరి కనీస అవసరాలు తీరుస్తే వారి పిల్లల భవిష్యత్తు బాగుంటుందని, పిల్లలను తప్పకుండా చదివించాలని తండా వాసులకు సభ్యులు సూచించారు.ఈ క్రమంలో తమ వంతు కృషి ఎప్పుడు అందిస్తామని సభ్యులు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ మీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని, మానవతా దృక్పథంతో మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, అందులో ముఖ్యమైన సింగిల్ మీటర్ కరెంట్ సమస్యను అతి త్వరగా పరిష్క రించేందుకు విద్యుత్తు శాఖ వారికి ఆదేశిస్తామని అన్నారు. నా స్థాయిలో చేయగలిగే సమస్యలైన డ్రైనేజీ, వీధి దీపాలు, త్రాగు నీటి సమస్యలను సంబంధిత శాఖలతో చర్చించి త్వరగా పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో పట్టా భూములకు సంబంధించి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ అనిత, కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి పద్మజా, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, విద్యుత్తు శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత దేశం కోసం నషా ముక్త్ భారత్ : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా వుండాలని, మాదక ద్రవ్యాల వలన జీవితాలు అంధకారమవుతాయని, డ్రగ్స్ రహిత దేశం కోసం నషా ముక్త్ భారత్ లో భాగస్వాములు కావాలని రవికుమార్ యాదవ్ యువతకు పిలుపునిచ్చారు. సోమవారం మసీదు బండ, కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రానికి నూతనంగా బీజేవైఎం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కుండే గణేష్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, శేర్లింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని, బీజేవైఎం పటిష్టత కోసం కృషిచేసి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాషాయం జెండా ఎగరవేసే విధంగా ముందుకు సాగాలని గణేష్ కు సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17, అలాగే ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం సందర్భంగా యువ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టనున్న నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 3కె నమో యువ రన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారినపడకుండా తల్లిదండ్రులు తమ బాధ్యత వహించి చెడు అలవాట్లకు పోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు

### సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం
#### బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ డే వేడుకలు..




**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం):** సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణిలో అన్నారు. హుజరాబాద్ పట్టణంలో సోమవారం ప్రజాపిత బ్రహ్మకుమారీ స్ సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇంజనీర్లను పట్టణంలోని సంస్థ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో సెప్టెంబర్ 15న ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారని తెలిపారు. దేశ అభివృద్ధికి ఇంజనీర్లు చేసిన కృషిని, వారు చేసిన సేవలను గుర్తించడమే ఈరోజు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, సంస్థ సభ్యులు రాజయ్య, ఈశ్వరయ్య, కొమురవెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.


## సీపీఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు కలిసిన మాజీ ఎమ్మెల్యే తాటి

**దమ్మపేట, సెప్టెంబర్ 15(నినాదం):** ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత ఎర్ర జెండా ముద్దుబిడ్డ, శాసనమండలి మాజీ సభ్యులు సిపిఐ సీనియర్ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావును అశ్వారావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు ఖమ్మంలోని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాటి మాట్లాడుతూ ఆయన పిలుపు ఒక చైతన్యమని,



ఆయన మాట ఉద్యమ సమానమని, ఆయన బాట అనుసరణీయమని, ఎనిమిది పదుల వయసులోనూ సమాజ మార్పుకు నిరంతరం తనదైన మార్గంలో పనిచేస్తున్నారని కొనియాడారు. నా రాజకీయ గురువు పువ్వాడ నాగేశ్వరరావు 1981 సంవత్సరంలో వేలేరుపాడు మండలం తాతగురుగుమ్మి సర్పంచ్ గా దగ్గర ఉండి గెలిపించారు. వారి ప్రోత్సాహంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఎస్టి కమిటీ చైర్మన్ గా, ట్రైకార్ చైర్మన్ చేశానని అన్నారు. ఎన్టీ రామారావు, నాదెండ్ల భాస్కర్ లక్ష్మీపార్వతి రాజకీయ సంక్షోభంలో ఎన్టీఆర్ కు మద్దతుగా నిలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు.

## కామ్రేడ్ బాలిన బజార్ అన్న ఆశయాలు కొనసాగిద్దాం



**ఖమ్మం, సెప్టెంబర్ 15(నినాదం ):** ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలం చింత గుర్తి గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ కమిటీ సభ్యులు సోమవారం కామ్రేడ్ బాలిన బజార్ అన్న దశదినకర్మలో గ్రామ కమిటీ కార్యదర్శి ఆదేపు సత్యం అధ్యక్షతన జరిగిన సంతాప సభ లోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కొల్లేటి నాగేశ్వరావు మాట్లాడుతూ కామ్రేడ్ బజార్ అన్న భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం సాగిన పోరాటంలో తనకంటూ చురుకైన. పాత్ర పోషించినటువంటి కామ్రేడ్. బాలిన బజార్ అన్న లేకపోవడం మన పార్టీకి తీరని లోటుగా ఆయన అన్నారు ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి పార్టీ కోసంతన ఎంతో శ్రమించాడని గ్రామంలో తనకంటూ పాత్ర పోషించాడనీ ఆమె అన్నారు మండల కార్యదర్శి కే లోతు. లక్ష్మణ్. కామ్రేడ్ బజార్ అన్న లేకపోవడం గ్రామ పార్టీకి తీరని లోటని మొదటి నుంచి కమ్యూనిస్టు భావాలతో ఉన్నటువంటి కామ్రేడ్ బజార్ అన్న ఆయనకు ఆయన కుటుంబాలకు సీపీఐఎంఎల్ మండల కమిటీ తరఫున సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో డివిజన్ నాయకులు మేక రామనాథం జరపల దేవల కురాకుల నరసయ్య గోనగంటి వీరబాబు షేక్ మదర్ ముత్తి లింగం ఆదేపసత్యం సుదగాని పుల్లయ్య రామయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం
#### ఆలయానికి మొత్తం రూ.2.20 లక్షల విరాళం ... రెండవ విడతగా రూ.1 లక్ష చెక్కు అందజేత

**మహేశ్వరం సెప్టెంబర్ 17( నినాదం న్యూస్):** వెల్దండ, నాగర్ కర్నూల్ జిల్లా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, TASK-C.O.O సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా వెల్దండ మండలంలోని కొత్త గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని సందర్శించారు.ప్రతిష్టాపన కార్య క్రమంలో పాల్గొన్న రాఘవేందర్‌రెడ్డిలో నూతనంగా జరిగిన విగ్రహ ప్రతిష్టాపన అనంతరం 41వ రోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వామి వారి దర్శనం చేసుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ అభివృద్ధికి రూ.2.20 లక్షల సహకారం ముందుగా ఇచ్చిన హామీ మేరకు ఆలయఅభివృద్ధి కోసం మొదటి విడతగా రూ.1,20,000 సహకరించి ఆల యంలో గ్రిల్స్ నిర్మాణం పూర్తిచేశారు. ఆయన రెండవ విడతగా రూ.1,00,000- చెక్కు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దీంతో ఇప్పటి వరకు ఆలయ అభివృద్ధికి ఆయన మొత్తం రూ.2,20,000/- (రెండు లక్షల ఇరవై వేలు) సహకరించారు.

"దేవాలయాలు సాంప్రదాయాల ప్రతీకలు" – రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి "గ్రామాల అభివృద్ధితోపాటు దేవాలయాల అభివృద్ధి కూడా ప్రజల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువస్తుంది. గ్రామదేవాలయాలు మన సాంప్రదాయాలకు ప్రతీకలు. వాటి అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని తెలిపారు.


గ్రామస్తుల కృతజ్ఞతలు

దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ "శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి రెండు విడతలుగా రూ.2.20 లక్షలు సహకరించిన సుంకిరెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. ఆయన ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.




ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు శ్యాంపూరి అల్లాజీ, లక్ష్మయ్య, మల్లయ్య, బాలచెంద్రయ్య, మొగులయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, కాషాయ్య, జంగయ్యలతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నందకుమాకుమార్ యాదవ్ భార్య అనురాధను పరామర్శించిన దత్తాత్రేయ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రి, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాద్దుల సేకరణ పత్రాలు కలెక్టర్‌కు అంద చేయనున్న బి ఆర్ఎస్ నాయకులు



**చెన్నూర్ సెప్టెంబర్ 15 (నినాదం) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద (అప్పుడే మంచిగా ఉండే) ప్రతి గ్రామం నుంచే పోరాటం ప్రారంభం అనే కార్యక్రమాన్ని చెన్నూర్ నియోజకవర్గంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని చెన్నూర్ నియోజకవర్గ%శీ% మున్సిపాలిటీలలో మరియు మండలాలో బాధ్యతలు బి ఆర్ఎస్ నాయకులకు బాధ్యత ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఈనెల ఒకటి రెండు మూడు తేదీలలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రారంభించడం జరిగింది ప్రారంభించిన నాటి నుంచి పట్టణ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ప్రతి వార్డులలో గడపగడపకు తీసుకెళ్లి ఫిర్యాదుల సేకరణ చేయడం జరుగుతుంది నేటి రోజు వరకు దాదాపుగా 4 వేలు ఫిర్యాదు సేకరించడం జరిగింది ఈ సేకరించిన ఫిర్యాదులను ఈరోజు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు అందజేయడం జరుగుతుందని టిఆర్ఎస్ నాయకులు అన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా సేకరించిన ఫిర్యాదులతో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో రానున్న రెండు రోజులలో కలెక్టర్ కు ఫిర్యాదు సేకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందనీ టిఆర్ఎస్ నాయకులు తెలిపారు....

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
#### పోలీస్ కళాబృందం చేత అవగాహన కార్యక్రమం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 15 (నినాదం):** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ముల్కనూర్ ఎస్సై ఏం రాజు అన్నారు. సోమవారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో పోలీసు కళాబృందం చేత ఏర్పాటుచేసిన డ్రగ్స్ పై అవగాహన సదస్సులో మాట్లాడారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్ ముజీఫ్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ గుట్కా మత్తు బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి అమ్మినా సేవించిన 8712584473 నంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. చదువ వలనే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని తెలుపుతూ, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ హ్యూమన్ ట్రాఫికింగ్ ఆన్లైన్



బెట్టింగ్ గురించి వివరిస్తూ సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు సమాచారం ఇవ్వాలని అన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల ప్రతిజ్ఞ చేసినారు. ఈ కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్ శంకర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్ ముజీఫ్, అధ్యాపక బృందం, పోలీసు కళాబృందం ఇన్చార్జి నాగమణి, సభ్యులు విలియం వెంకటేశ్వర్లు, రత్తయ్య, పుల్ సింగ్, శ్రీనివాస్, నారాయణ విక్రమ్ రాజు, చిరంజీవి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.